## క్లుప్తంగా

### 31న సివిల్ సర్వీసెస్ ఉచిత మాక్ టెస్ట్

ప్రొద్దుటూరు కల్చరల్: జనవిజ్ఞాన వేదిక, శంకర్ ఐఏఎస్ సంయుక్తంగా యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఉచిత మాక్ టెస్ట్ ఈ నెల 31న ఉదయం 10 గంటలకు స్థానిక నందిని క్లాత్ మార్కెట్‌లోని జేవీవీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జేవీవీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ శివారెడ్డి, సునీత ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలోనే అత్యున్నతమైన సర్వీసెస్ అయిన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌లకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ఈ మాక్ టెస్ట్‌లు ఉపయోగకరంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ మాక్‌టెస్ట్ రాయాలనుకున్న అభ్యర్థులు సెల్ నంబర్ 8897005152కు ఫోన్ చేసి తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

### గుండెపోటుతో మహిళ మృతి

మైదుకూరు: నీళ్ల బిందె తీసుకుని వస్తూ హఠాత్తుగా గుండెపోటుతో షేక్ భాను (37) అనే మహిళ మృతి బుధవారం చెందింది. స్థానిక సాయినాథపురంలోని 12వ వార్డులో కొద్ది రోజులుగా తాగునీటి సమస్య ఉండటంతో మున్సిపాలిటీ అధికారులు ట్యాంకర్లతో నీటిని అందిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం ట్యాంకర్ రావడంతో అక్కడికి వెళ్లి బిందెతో నీళ్లు పట్టుకుని ఇంటికి వస్తూ భాను రహదారిపైనే కుప్పకూలి మృతి చెందింది. గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

### అశ్వవాహనంపై శ్రీనివాసుడు



ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి

బద్వేలు అర్బన్: మండల పరిధిలోని అనంత రాజుపురం పంచాయతీ లక్ష్మీపాలెం గ్రామంలో వెలసిన శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి వారు అశ్వవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అంతకు ముందు శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు భరద్వాజ్, ఆలయ కమిటీ చైర్మన్ మెంటా అశోక్‌కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు కామసముద్రం హర్షబాబు, మెంటా చంద్రయ్య, పెద్ద వీరయ్య, రమణమ్మ, లక్షుమ్మ, సుబ్బయ్య, వెంకటసుబ్బమ్మ, చిన్న గురవయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### సెంచురీ పానెల్స్ ఉత్పత్తులు విడుదల



ఎండీఎఫ్ ప్రొడక్ట్‌ను జెండా ఊపి మార్కెట్‌లోకి విడుదల చేస్తున్న పరిశ్రమ ప్రతినిధులు

గోపవరం: సెంచురీ పానెల్స్ లిమిటెడ్ ద్వారా తయారైన ప్రొడక్ట్‌ను బుధవారం మార్కెట్‌లోకి ఆ సంస్థ ప్రతినిధులు విడుదల చేశారు. ఈ మేరకు మీడియం డెన్సిటీ ఫైబర్ బోర్డ్స్ (ఎండీఎఫ్) లోడుతో మార్కెట్‌లోకి వెళుతున్న లారీలను ప్లాంట్ హెడ్ రామ్‌గణపతి, జీఎం రమేష్‌రెడ్డి, ప్రొడక్షన్ ఇన్‌చార్జి శ్రీధర్ జెండా ఊపి ప్రారంభించారు. బద్వేలు నియోజకవర్గంలోని గోపవరంలో సెంచురీ పానెల్స్ పరిశ్రమ నిర్మాణానికి 2021 డిసెంబర్ 23న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. మీడియం డెన్సిటీ ఫైబర్ బోర్డ్స్ (ఎండీఎఫ్) రెండవ యూనిట్ ఈ ఏడాది మార్చి 14న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేశవ్‌బజాంక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం రమేష్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, ఆ ప్రాంత ప్రజల సహకారంతో సకాలంలో పరిశ్రమ నిర్మాణం పూర్తి చేసి.. ప్రొడక్ట్‌ను మార్కెట్‌లోకి విడుదల చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎండీఎఫ్ క్వాలిటీ నందకిషోర్, హెచ్ఆర్ బాబు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఉచిత పాలిసెట్ కోచింగ్

సింహాద్రిపురం : స్థానిక ప్రభుత్వ పాలిటెక్నికల్‌లో ఈనెల 28 నుంచి ఉచిత పాలిసెట్ కోచింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తాతాజీ తెలిపారు. ఈ ఉచిత కోచింగ్ పాలిసెట్ ద్వారా మంచి ర్యాంకు సాధించేందుకు ఉచితంగా మెటీరియల్స్‌ను కూడా అందజేయనున్నారని ఈ అవకాశాన్ని 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

**జమ్మలమడుగులో..**

జమ్మలమడుగు రూరల్ : 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఉచితంగా పాలీసెట్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులచే ముద్దనూర్ రహదారిలో ఉన్న పతంగే రామన్నరావు ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. పట్టణ, గ్రామీణ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9491407363, 9490584458 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# సిద్ధం.. విజయవంతం



బి.కోడూరు: సిద్ధం సభకు తరలివెళుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



దువ్వూరు: ఎంపీపీ జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో..



బద్వేలు అర్బన్: మేమంతా సిద్ధం సభకు తరలివెళ్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

**సార్వత్రిక ఎన్నికల ఇడుపులపాయ నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. బుధవారం ఇడుపులపాయలో వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించి ఎన్నికలకు సిద్ధం అంటూ బయలు దేరారు. మేమంతా సిద్ధం కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరులో మొదటి బహిరంగ సభను నిర్వహించారు. సభకు జిల్లా వ్యాప్తంగా తండోపతండాలుగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. అశేష జనవాహినితో ప్రొద్దుటూరు పట్టణం పులకించిపోయింది.**

బద్వేలు అర్బన్ : ప్రొద్దుటూరు పట్టణంలో బుధవారం జరిగిన మేమంతా సిద్ధం సభకు మున్సిపాలిటీతో పాటు బద్వేలు మండలం నుంచి భారీగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. పట్టణంతో పాటు మండల పరిధిలో భారీ సంఖ్యలో సభకు ఉత్సాహంగా తరలివెళ్లారు.

**పోరుమామిళ్ల మండలంలో..**

పోరుమామిళ్ల : ప్రొద్దుటూరులో బుధవారం నిర్వహించిన మేము సిద్ధం బహిరంగసభకు పోరుమామిళ్ల మండలం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. నియోజకవర్గ సచివాలయ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి జండా ఊపి బస్సులకు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 21 రోజులపాటు 21 పార్లమెంట్ నియోజకవర్గాల్లో ప్రచారభేరి మోగిస్తున్నారన్నారు. ఇప్పటికే నాలుగు సిద్ధం సభలతో రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ సత్తా చాటిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సీఎం బాష, మండల కో ఆప్షన్ మెంబర్ అల్లా, ఉపసర్పంచ్ రాళ్లపల్లె రవికుమార్, నాయుడు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

**సిద్ధం సభకు భారీగా తరలిన జనం**

అట్లూరు: ప్రొద్దుటూరు పట్టణంలో నిర్వహించిన మేమంతా సిద్ధం సభకు అట్లూరు మండలం నుంచి భారీగా జనం తరలివెళ్లారు. మండల అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్‌రెడ్డి, రొండా మాధవరెడ్డి, అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లికార్జునరెడ్డి, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలమునిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు.

**చాపాడు మండలంలో..**

చాపాడు: ప్రొద్దుటూరులో బుధవారం జరిగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం సభకు మండల వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని 22 గ్రామ పంచాయతీల నుంచి 24 బస్సుల్లో కార్యకర్తలు తరలి వెళ్లగా, కార్లు, ఇతర వాహనాల్లో నాయకులు సిద్ధం సభకు వెళ్లారు.

**సిద్ధం సభకు బయల్దేరిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు**

దువ్వూరు: దువ్వూరు మండలం నుంచి ప్రొద్దుటూరులో నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం సభకు భారీ సంఖ్యలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు.

**కలసపాడు మండలంలో..**

కలసపాడు: ప్రొద్దుటూరులో జరిగే మేమంతా సిద్ధం సభకు వైఎస్సార్‌సీపీ మండల నాయకులు అంకన గురివిరెడ్డి, సూధా రామకృష్ణారెడ్డి, సుదర్శన్, నారాయణ యాదవ్, పురుషోత్తంరెడ్డి, చిత్తారాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అన్ని గ్రామాల నుంచి బూత్ అధ్యక్షులు, కో కన్వీనర్లు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు.

**సిద్ధం సభకు భారీగా తరలిన అభిమానులు**

ఖాజీపేట: ప్రొద్దుటూరులో నిర్వహించిన మేమంతా సిద్ధం సభకు ఖాజీపేట మండలం నుంచి వైఎస్సార్‌సీపీ అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ అబుబకర్ సిద్ధిక్, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివెళ్లారు.

**గోపవరం మండలంలో..**

గోపవరం: ప్రొద్దుటూరులో నిర్వహించిన మేమంతా సిద్ధం సభకు మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీగా తరలివెళ్లారు.

**మేమంతా సిద్ధం సభకు భారీగా తరలిన నాయకులు**

కాశినాయన: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సుయాత్రలో భాగంగా ప్రొద్దుటూరులో ఏర్పాటు చేసిన మేమంతా సిద్ధం సభకు మండలం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు భారీగా తరలివెళ్లారు.

**బి.కోడూరు మండలంలో..**

బి.కోడూరు: ప్రొద్దుటూరులో జరిగిన మేమంతా సిద్ధం సభకు బుధవారం బి.కోడూరు మండలం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు భారీగా తరలివెళ్లారు. మండలంలోని మేకవారిపల్లె పంచాయతీ నుంచి మాజీ సర్పంచ్ లక్ష్మీనరసారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో.. బి.కోడూరు పంచాయతీ నుంచి సర్పంచ్ మునిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో.. రామసముద్రం పంచాయతీ నుంచి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో.. పాయలకుంట్ల పంచాయతీ నుంచి వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ యోగానందరెడ్డి ఆధ్వర్యంలో.. పెద్దుళ్లపల్లె పంచాయతీ నుంచి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్లారు. అలాగే తంగేడుపల్లె పంచాయతీ నుంచి కేశవరెడ్డి, ఐత్రంపేట పంచాయతీ నుంచి పిచ్చిరెడ్డి, మున్నెల్లి పంచాయతీ నుంచి ప్రభాకర్‌రెడ్డి, మాధవరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు.

**బస్సు యాత్రకు తరలివెళ్లిన మాజీ ఎంపీపీ అనుచరులు**

రాజుపాళెం: మండలానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీపీ మెట్టుపల్లె ప్రభాకర్‌రెడ్డి అతని అనుచరులు బుధవారం ప్రొద్దుటూరు పట్టణంలో నిర్వహించిన సిద్ధం సభకు వెళ్లారు. చిన్న శెట్టిపల్లె గ్రామం మాజీ ఎంపీపీతోపాటు రామ్మోహన్‌రెడ్డి, జయంత్‌రెడ్డి, శ్యామ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ధనిరెడ్డి నరసింహారెడ్డి, పర్లపాడు వెంకటపతిరెడ్డి, టంగుటూరు శరత్ చంద్రారెడ్డి, కొళిరెడ్డి రమణారెడ్డి, వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచ్ సానా నిరంజన్‌తో పాటు వేలాది మంది తరలివెళ్లారు.



రాజుపాళెం: సిద్ధం సభకు వెళ్తున్న మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు



గోపవరం: మేమంతా సిద్ధం సభకు బయలుదేరుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



కలసపాడు: సిద్ధం సభకు తరలివెళుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



అట్లూరు: అట్లూరు నుంచి సిద్ధం సభకు బయలుదేరుతున్న నాయకులు, కార్యకర్తలు



జండా ఊపి బస్సుకు ప్రారంభం చేస్తున్న రమణారెడ్డి

## సిద్ధం సభకు హాజరైన ప్రముఖులు

ప్రొద్దుటూరు / ప్రొద్దుటూరు క్రైం: ప్రొద్దుటూరులో ఏర్పాటు చేసిన మేమంతా సిద్ధం బహిరంగ సభకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి నేతలు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీలు వైఎస్ అవినాష్‌రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియాఖానం, ఎమ్మెల్యేలు రాచమల్లు శివప్రసాదరెడ్డి, శెట్టిపల్లె రఘురామిరెడ్డి డాక్టర్ సుధ, డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి, పోచిమరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీలు పి.రామసుబ్బారెడ్డి, డీసీ గోవిందరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, ఏపీపీఎస్సీ మాజీ సభ్యుడు నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి రాజారాంరెడ్డి, మల్లెల మురళీధర్‌రెడ్డి, పార్టీసెంట్రల్ ఆఫీస్ కన్వీనర్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె.సురేష్ బాబు, కొవ్వూరు రమేష్ రెడ్డి, జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ జేష్టాది శారద, టీటీడీ బోర్డు సభ్యుడు సిద్ధవటం యానాదయ్య, ఉద్యానశాఖ సలహాదారుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, వ్యవసాయశాఖ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, ప్రొద్దుటూరు ఎంపీపీ శేఖర్ యాదవ్, రాజుపాళెం వైస్ ఎంపీపీ ఎస్పనారాయణరెడ్డి, పరిశీలకుడు మలికిరెడ్డి హనుమంతు రెడ్డి, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు టంగుటూరు మారుతిప్రసాద్, పొన్నపురెడ్డి గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బహిరంగసభ హైలెట్స్**

- మధ్యాహ్నం 3గంటల నుంచే ప్రజలు సభాప్రాంగణంవద్ద క్యూ కట్టారు
- వృద్ధులు సైతం ఎండను లెక్కచేయకుండా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూడటానికి బహిరంగసభకు వచ్చారు.
- సభాప్రాంగణం నిండిపోవడంతో జనమంతా బైపాస్‌రోడ్డులో నిల్చున్నారు.
- చిన్నారులు సైతం వైఎస్సార్‌సీపీ జెండాలు పట్టుకొని సభకు వచ్చారు.
- సభాప్రాంగణం నిండిపోవడంతో చాలా మంది ఎల్ఈడీ స్క్రీన్‌లలో సీఎం వైఎస్ జగన్ ప్రసంగాన్ని ఆసక్తిగా తిలకించారు.
- ఎర్రగుంట్ల రోడ్డులోని రెడ్ల కల్యాణమండపం వద్ద చిన్నారులు పెద్దఎత్తున గుమికూడి సీఎం జగన్ రాగానే జగన్ మామయ్యా.. అంటూ కేకలువేశారు.
- ప్రొద్దుటూరులోని ఈశ్వరరెడ్డినగర్, పెన్నానగర్లకు చెందిన మహిళలు సీఎం జగన్ మోహన్‌రెడ్డిని చూసేందుకు భారీగా వచ్చి బైపాస్‌రోడ్డుపై నిల్చున్నారు. కొందరు మహిళలు సీఎంకు హారతులిచ్చారు.
- జిల్లాలో ఇంతపెద్ద భారీ బహిరంగసభ.. ఎప్పుడూ జరిగి ఉండదని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పగానే సభా ప్రాంగణమంతా చప్పట్లతో మార్మోగింది.
- గోపల్లె గ్రామానికి చెందిన సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి నాగలి, చెర్నాకోలను బహుకరించారు.
- వైఎస్సార్‌సీపీ అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి సీఎం జగన్, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డికి గజమాల వేసి సత్కరించారు.
- మాజీ మున్సిపల్ చైర్మన్ ఉండేల గురివిరెడ్డి, ఏపీపీఎస్సీ మాజీ సభ్యుడు నిమ్మకాయల సుధాకర్ రెడ్డి వైఎంఆర్ కాలనీలోని ప్రకాష్‌నగర్, శాస్త్రినగర్, వైఎస్ నగర్‌లలో గత ఏడేళ్లుగా ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ నోచుకోలేదని సీఎం జగన్‌కు చెప్పారు. ఈ స్థలాలు మిట్టా తాయారమ్మ సత్రం పరిధిలో ఉన్నాయని తెలిపారు.

## వారివి నీతిమాలిన రాజకీయాలు

**ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు: టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డితో మున్సిపల్ ఇన్‌చార్జి మాజీ చైర్మన్ వీఎస్ ముక్తియార్, టీడీపీ పట్టణాధ్యక్షుడు ఈవీ సుధాకర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీఎం సురేష్ నాయుడు కలవడాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు.

ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ స్వప్రయోజనాల కోసమే వారి కలయిక జరిగిందని ప్రజలు చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. వీరి ముగ్గురి కలయిక నీతి బాహ్యమైన కథగా చెప్పుకోవచ్చునని అన్నారు. పట్టణంలో ప్రముఖ న్యాయవాదిగా, టీడీపీ నాయకుడు ఈవీ సుధాకర్‌రెడ్డిని కొండారెడ్డి తాళ్లతో కట్టి కొట్టించిన విషయం పట్టణ ప్రజలందరికి తెలుసని గుర్తుచేశారు. ఎక్కడ రివాల్వర్ పెట్టి హెచ్చరించాడో తనకు తెలుసని పేర్కొన్నారు. ఇంతటి దారుణమైన ఘటనలకు పాల్పడినా ఈవీ తిరిగి అదే పంచన చేరడాన్ని ఏమనుకోవాలని ప్రశ్నించారు. ముక్తియార్‌ను మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్‌గా పోటీలో నిలబెట్టినప్పుడు మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఆసం రఘురామిరెడ్డిని పోటీలో నిలిపారన్నారు. అప్పట్లో మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి సహకారంతో అక్రమంగా ఆసం రఘురామిరెడ్డిని వరద గెలిపించారని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూని చేయడంతోనే ముక్తియార్ ఓడిపోయారని తెలిపారు. అయినా ముక్తియార్ మళ్లీ వరదరాజులరెడ్డి పక్షాన చేరడం విచారకరమన్నారు. నాయుడోళ్లంటే వరదకు గిట్టదన్నారు. వారిని పోట్లదుర్తి ఏరు దాటి రాకుండా చేస్తానని సవాల్ విసిరారని గుర్తుచేశారు. ఏ మొహం పెట్టుకుని వారు వరదకు మద్దతు ఇచ్చారో తెలపాలని నిలదీశారు. 15 రోజుల ముందు సురేష్ నాయుడు, ఈవీ, వీఎస్‌లు లింగారెడ్డితో కలిసి ప్రెస్‌మీట్ పెట్టారని, అంతలోనే వారు వరదరాజులరెడ్డి, కొండారెడ్డికి శాలువాలు వేసి సన్మానించారన్నారు. తమ పక్కన రాక్షసుల్లాంటి వరద, కొండారెడ్డిలను పెట్టుకుని తమను విమర్శిస్తారా అని రాచమల్లు ప్రశ్నించారు.

**టీడీపీ నాయకులే ఫ్లెక్సీలు చించేశారు**

ప్రొద్దుటూరు: స్థానిక టీడీపీ నాయకుల ప్రోద్బలంతోనే మేమంతా సిద్ధం ఫ్లెక్సీలను చించివేశారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్ బస్సు యాత్రకు సంబంధించిన రూట్‌లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు జగన్ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారని తెలిపారు. గతంలో పార్టీ సభలకు జనాలను సమీకరించాల్సి వచ్చేదని, జగన్ సభలకు స్వచ్ఛందంగా తరలి వస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను టీడీపీ నేతలు బెదిరిస్తున్నారని ఎమ్మెల్యే రాచమల్లు తెలిపారు. కామనూరుకు చెందిన రేణుకమ్మ, నక్కలదిన్నె సుబ్బారెడ్డి, బంకచిన్నాయపల్లె రాజేష్ రెడ్డిని టీడీపీ అభ్యర్థి వరదరాజులరెడ్డి సోదరుడు రాఘవరెడ్డి ప్రత్యక్షంగా, పరోక్షంగా బెదిరించారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చాక ఇప్పటి వరకు కామనూరులో ఏనాడు సాధారణ పోలింగ్ జరగలేదని తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, ఎంపీటీసీ మహబూబ్ బాషా, కౌన్సిలర్లు పిట్టా బాలాజీ, వరికూటి ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దువ్వూరులో 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర



ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం జగన్, చిత్రంలో ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

దువ్వూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర బుధవారం రాత్రి 8.50 గంటలకు మైదుకూరు నియోజకవర్గంలోకి చేరుకుంది. దువ్వూరు మండలంలోని బస్సు యాత్ర చేరుకోవటంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్థానిక ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని వెంటబెట్టుకుని ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. దారి పొడవునా ఘన స్వాగతం పలికిన ప్రజలకు సీఎం జగన్ అభివాదం చేశారు. రాత్రి 9.35 గంటలకు దువ్వూరు మండలంలోని ఇడమడక దాటుకుని నంద్యాల జిల్లాలోని చాగలమర్రిలోకి సీఎం జగన్ బస్సు యాత్ర చేరుకుంది. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, వ్యవసాయశాఖ ప్రభుత్వ సలహాదారుడు తిరుపాల్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వకర్త నాగిరెడ్డి సీఎం జగన్‌కు వీడ్కోలు పలుకగా, నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ నేతలను సీఎం జగన్ బస్సు యాత్రకు స్వాగతం పలికారు.

## అడుగడుగునా జననీరాజనం



ఎర్రగుంట్ల పట్టణంలో జనసందోహం



ఎర్రగుంట్లలో ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

మేమంతా సిద్ధం బస్సుయాత్ర ఇడుపులపాయ నుంచి బయలుదేరింది. అడుగడుగునా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి జనం నీరాజనం పట్టారు. వేంపల్లె, వీరపునాయునిపల్లె, ఎర్రగుంట్ల మీదుగా ప్రొద్దుటూరులో జరిగిన సిద్ధం సభ వరకు ఈ యాత్ర సాగింది.



తంగెడుపల్లె వద్ద స్వాగతం పలికేందుకు ఎదురు చూస్తున్న మహిళలు



ఎర్రగుంట్ల నాలుగు రోడ్ల కూడలిలో జై జగన్ అంటున్న మహిళలు

## సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ప్రభాకర్‌రెడ్డి



మాజీ ఎంపీపీ మెట్టుపల్లె ప్రభాకర్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం జగన్

ప్రొద్దుటూరు: రాజుపాళెం మండలం సీనియర్ టీడీపీ నాయకుడు, మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు మెట్టుపల్లె ప్రభాకర్‌రెడ్డి బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఆయనను ముఖ్యమంత్రికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గ్రామాల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నా, ఆయన కొడుకు జగన్ అన్నా విపరీతమైన అభిమానం ఉందన్నారు. ఎమ్మెల్యే వెంట ఉంటూ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ పురోభివృద్ధికి తాను కృషి చేస్తానని ఆయన ప్రకటించారు.

## వైభవం.. మాధవస్వామి రథోత్సవం



జురథోత్సవంలో మాధవస్వామి

పెద్దముడియం : మండల పరిధిలోని పెద్దపసుపుల గ్రామంలో బుధవారం సాయంత్రం శ్రీ మాధవస్వామి రథోత్సవం డప్పులు, వాయిద్యాల మధ్య గ్రామంలోని వీధుల్లో నేత్ర పర్వంగా సాగింది. భక్తులు భక్తి పారవశ్యంతో గోవిందా గోవిందా నామస్మరణతో స్వామి వారి రథం లాగారు. రథోత్సవం వెంబడి పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ గోపాల్‌రెడ్డి, ఎస్ఐ రామకృష్ణ బందోబస్తును ఏర్పాటు చేశారు. మార్కెట్ యార్డు చైర్మన్ పీవీ రమణారెడ్డి, ఆలయ చైర్మన్ ఎల్.శ్రీనువాసులరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.